పలువురు తహసీల్దార్ల బదిలీలు

మామిళ్లగూడెం, జూలై 26: ఆయా మండలాలకు చెందిన తహసీల్దార్లను ఇతర ప్రాంతాలకు బదిలీలు చేస్తూ ఖమ్మం కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొణిజర్ల తహసీల్దార్ ఏ.రాంబాబును మధిరకు, మధిర తహసీల్దార్ డీ.వెంకటేశ్వర్లును కలెక్టరేట్ ధరణి విభాగానికి, చింతకాని తహసీల్దార్ ఏ.రమేష్‌ను ఆర్‌డీవో కార్యాలయానికి, కుమ్రంభీం ఆసిఫాబాద్ నుంచి వచ్చిన తహసీల్దార్ కే.అనంత రాజును చింతకానికి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ తష్జల్ ఉస్సేన్‌ను తహసీల్దార్‌గా కొణిజర్లకు బదిలీ చేశారు.

ఖమ్మంరూరల్ డిప్యూటీ తహసీల్దార్‌గా సంపత్

ఖమ్మం రూరల్, జూలై 26 : ఖమ్మంరూరల్ మండల డిప్యూటీ తహసీల్దార్‌గా పీ సంపత్ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన కల్పన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎన్నికల డీటీగా బదిలీకాగా, అదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సంపత్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. సంపత్‌కు ఆర్ఐలు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

బీఏఎస్ ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మామిళ్లగూడెం, జూలై 26: బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకంలో భాగంగా 2023-24లో డ్రాపౌట్ల ద్వారా ఏర్పడిన ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే.సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో 3 – 9 తరగతుల్లో, రెసిడెన్షియల్ పద్ధతిలో 7 – 9 తరగతుల్లో కొన్ని సీట్లు ఖాళీ అయినట్లు చెప్పారు. వాటిని భర్తీ చేసేందుకు ఆహ్వానిస్తున్న ఈ ప్రక్రియకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అర్హత ఉంటుందని తెలిపారు. ఐడీవో సీలోని తమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు పొందాలని, ఈ నెల31లోపు తిరిగి అందజేయాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మామిళ్లగూడెం, జూలై 26: విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్వహణలో భాగంగా ఖమ్మంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ టౌన్-4 ఏఈ ఎండీ అబ్దుల్ ఖదీర్ శుక్రవారం తెలిపారు. సంభానినగర్, శ్రీరాం నగర్ రోడ్డునెంబర్ 1-14, ధంసలాపురం ఓల్డ్‌కాలనీ, న్యూకాలనీ, సీతారాంపురం, కొత్తూరు, ఎస్‌బీఐటీ రోడ్డు, హార్వెస్టు స్కూల్ ఏరియా, అబ్దుల్‌కలాంనగర్, శ్రీకృష్ణనగర్, మాణిక్యనగర్, రామచంద్రయ్యనగర్, ముస్తాఫానగర్ సెంటర్, బోనకల్ క్రాస్ రోడ్, చెరువుబజార్, పార్శీబంధం, పాకబండబజార్, ఏకలవ్యనగర్, అల్లీపురం, శ్రీరాం హిల్స్, లోటస్ హిల్స్, ఏరియాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వివరించారు.

నేటినుంచి మూడురోజులు ఏఎంసీకి సెలవులు

ఖమ్మం వ్యవసాయం, జూలై 26: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు ఈ నెల 27, 28, 29 తేదీల్లో సెలవులు ఉంటాయని మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాలు వారంతపు సెలవులు కాగా, సోమవారం బోనాల పండుగ కారణంగా సెలవు ప్రకటించినట్లు చెప్పారు.

ఉద్యోగాలకు ఎంపికైన సాయిస్ఫూర్తి విద్యార్థులు

సత్తుపల్లి, జూలై 26 : మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం యాక్సెంచర్ అమెరికన్ బహుళజాతి సేవల సంస్థ చెన్నై వారు ఆఫ్‌లైన్ డ్రైవ్ నిర్వహించారు. బీటెక్ చదువుతున్న అన్ని బ్రాంచ్‌ల విద్యార్థులు ప్లేస్‌మెంట్ టాక్, టెక్నికల్ టెస్ట్, కోడెక్ స్కిల్స్, టెక్నికల్ హెచ్‌ఆర్ 1 టు 1 ఇంటర్వ్యూలకు 42మంది హాజరైనట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వీరిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ అర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ నుంచి పులగం లక్ష్మీప్రసన్న, కిష్టం మానస ఎంపికైనట్లు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కొణిజర్ల, జూలై 26 : మండలంలోని తనికెళ్లలో లక్ష్య ఇంజినీరింగ్ క్యాంపస్‌లోని గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్స్ కోసం ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ డి.శ్రీవాణి తెలిపారు. బీకాం(సీఏ)లో 2, బీకాం(జనరల్)లో 10, బీఎస్సీ(బీజెడ్‌సీ, బీజెడ్‌సీఎస్, ఎంబీజెడ్‌సీ)లో 10, బీఎస్సీ(ఎంపీసీ, ఎంపీసీఎస్) 25, డేటాసైన్స్‌లో 25 ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు.

ముత్తారం రామాలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం

ముదిగొండ, జూలై 26 : మండల పరిధిలోని ముత్తారంలో ఉన్న శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ పాలకమండలి సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదయశాఖ ఇన్‌స్పెక్టర్ సమత ఏడుగురు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. తుల్లూరి జీవన్‌ను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ల నియామకం

సత్తుపల్లిటౌన్/సత్తుపల్లి, జూలై 26 : సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా దోమా ఆనంద్‌బాబును నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా గోర్ల వెంకటఅప్పారావు(వేంసూరు మండలం), 13 మందిని డైరెక్టర్లుగా నియమించింది. అలాగే కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా భాగం నీరజాదేవిని నియమించారు. వైస్‌చైర్మన్‌గా రాజబోయిన కోటేశ్వరరావు, మరో 12మందిని డైరెక్టర్లుగా నియమించింది. తమ నియామకం పట్ల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయి, డాక్టర్ దయానంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకుయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **కొత్తపల్లి వెంకటేశ్వరరావు,** S/o : **రామారావు, వయస్సు :** 35 సం॥లు, **వృత్తి :** లారీ డ్రైవర్, **నివాసం** : ఇ.నెం. 5-178, సత్తుపల్లి గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిష్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిష్ట్రారు వారి ఇరాఖా, సత్తుపల్లి మండల పరిషత్ సత్తుపల్లి నగర పంచాయితీ, సత్తుపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా వున్న నివేశన స్థల సర్వే నెం. 104/ఆ మింజమేలే 389.1/2 చ॥గ॥లకు సరియగు 324.969 చ॥మీ॥ల నివేశన స్థలము అందు నిర్మించి వున్న 5-178 నెంబరు గల మంగళూరు పంకుటిల్లు, టైల్డ్, బాత్‌రూం, కరెంటు సర్వీసు నెం. 1128 యుక్తముగా, **డాక్యుమెంట్ నెం.2368/2007** గల ఆస్తికి హద్దులు : **తూర్పు:** బొంకు కృష్ణారావు గారి భూమి, ఆస్తి కొలత 57 అడుగులు, **దక్షిణం :** బోనగిరి చెన్నరావు, మలిశెట్టి సాంబశివరావు గార్ల భూమి, ఆస్తి కొలత 60.6 అడుగుల, **పడమర :** నగర పంచాయితీ రోడ్డు, ఆస్తి కొలత 58 అడుగులు, **ఉత్తరం :** సొంతపోరి సుబ్బారావు గారి భూమి, ఆస్తి కొలత 61.6 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

రోగులను భయభ్రాంతులకు గురిచేయొద్దు

డిప్యూటీ డీఎంహెచ్‌వో సీతారాం

సత్తుపల్లి, జూలై 26 : రక్తపరీక్షా కేంద్రాలకు వచ్చే రోగులకు తప్పుడు నివేదికలు ఇచ్చి వారిని భయభ్రాంతులకు గురిచేయవద్దని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సీతారాం రక్తపరీక్షా కేంద్రాల నిర్వాహకులను హెచ్చరించారు. శుక్రవారం ఆయన కల్లూరులోని ప్రైవేటు రక్త పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అర్హత కలిగిన టెక్నీషియన్ మాత్రమే పరీక్షలు చేయాలన్నారు.న్యూప్రతాప్ ల్యాబ్‌లో బయోకెమిస్ట్ లేకుండా అనలైజర్ నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట వైద్యాధికారి నవ్య కాంత్, కమ్యునిటీ హెల్త్‌ఆఫీసర్ రేవతి, రామారావు, చార్లెస్ ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సైబర్ నేరగాళ్ల ఖాతాలకు రూ.3.43 లక్షలు

గంట వ్యవధిలోనే ఫ్రీజ్ చేయించిన పోలీసులు

ఖమ్మం యువతి ఫిర్యాదు.. స్పందించిన టీం

మామిళ్లగూడెం, జూలై 26: సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్టుగానీ, మోసపోతున్నట్లుగా గానీ తెలుసుకున్న జిల్లా ప్రజలెవరైనా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సీపీ సునీల్‌దత్ సూచించారు. ఖమ్మానికి చెందిన ఓ యువతి కూడా ఇటీవల ఇలాగే మోసపోయిందని, వెంటనే తేరుకొని ఫిర్యాదు చేయడంతో పోలీసులు వెంటనే స్పందించిన తక్షణ చర్యలు తీసుకున్నారని వివరించారు. ఆ వివరాలను శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఖమ్మానికి చెందిన ఓ యువతి ఇన్‌స్టాగ్రాం, వాట్సప్, టెలిగ్రాం యాప్‌లకు ఇటీవల ఓలింక్ వచ్చిందని, దానిని క్లిక్ చేయగానే రోజుకు మూడు నాలుగు వేల రూపాయల ఆదాయం వచ్చే పెట్టుబడి మార్గపు సమాచారం కన్పించిందని చెప్పారు. ఆ యువతి ఆ మెసేజ్‌ను ఆ యాప్‌లో చెప్పి ఖాతాకు నమ్మి విడతల వారీగా రూ.3.43 లక్షలను పంపినట్లు చెప్పారు. తరువాత పునరాలోచించుకొని వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సైబర్ సెక్యూరిటీ విభాగం పోలీసులు తక్షణమే స్పందించి సైబర్ నేరగాళ్ల ఖాతాలో జమ అయిన ఆ నగదును స్తంభింపజేసినట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరూ గుర్తుతెలియని నెంబర్ల నుంచి వచ్చే ఇలాంటి ఫోన్లకు, మెసేజీలకు స్పందించవద్దని, ఈజీ మనీ అంటూ వచ్చే కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు.

ఖమ్మంలో పాత నేరస్తుడి పట్టివేత

రూ.21 లక్షల విలువైన ఆభరణాల స్వాధీనం

విచారణలో చోరీ ఘటన బహిర్గతం: ఏసీపీ

రికవరీ చేసిన బంగారు ఆభరణాలను చూపుతున్న పోలీసులు

మామిళ్లగూడెం, జూలై 26: సీపీ సునీల్‌దత్ ఆదేశాలతో సీసీఎస్, త్రీటౌన్ పోలీసులు పక్కా స్కెచ్‌తో ఆపరేషన్ చేపట్టి పాత నేరస్తుడిని పట్టుకున్న ఘటన ఖమ్మంలో చోటుచేసుకుంది. ఖమ్మం సీసీఎస్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం ఏసీపీ రమణమూర్తి వెల్లడించిన వివరాల ప్రకారం.. ఖమ్మం త్రీటౌన్‌లోని సారథినగర్‌కు చెందిన ఓ వ్యక్తి గత నెల 20న రాత్రిపూట తన ఇంటికి తాళం వేసి ఊరు వెళ్లాడు. 24న తిరిగి వచ్చి చూసేసరికి ముందు తలుపులు పగులగొట్టి ఉన్నాయి. బెడ్‌రూం అల్మారాలో ఉన్న బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. వెంటనే అతడు త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో ఖమ్మం గాంధీచౌక్ ప్రాంతంలో పాత నేరస్తుడు సంపటి ఉమాప్రసాద్ శుక్రవారం అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో సీసీఎస్, త్రీటౌన్ పోలీసులు వలపన్ని అతడిని పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి రూ.21 లక్షల విలువైన 29 తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేశారు. విచారణలో చోరీ ఘటన బహిర్గతమైంది. ఇతడిపై ఇతడిపై త్రీటౌన్ పీఎస్‌లో ఈ కేసుతోపాటు మరో ఏడు కేసులు ఉన్నాయి. కాగా, సకాలంలో నిందితుడిని గుర్తించిన సీసీఎస్ ఏసీపీ భోజరాజు, ఖమ్మం ఏసీపీ రమణమూర్తి, ఇతర ఇన్‌స్పెక్టర్లు, సిబ్బందిని సీపీ సునీల్‌దత్ అభినందించారు.

ఛీ.. గుడ్లు!

అంగన్‌వాడీల్లో మురిగిన గుడ్ల పంపిణీ

ఐసీడీఎస్ అధికారులకు తల్లిదండ్రుల ఫిర్యాదు

మధిర ఎంప్లాయిస్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం

మురిగిపోయిన కోడిగుడ్లను బయటపడేసిన లబ్ధిదారులు

మధిర, జూలై 26 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులకు అందించే పౌష్టికాహారం విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు నాణ్యత లేని పౌష్టికాహారం సరఫరా చేస్తున్నారని కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. మధిరలోని ఎంప్లాయిస్ కాలనీలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు ఒకే భవనంలో నిర్వహిస్తున్నారు. అయితే ముస్లింకాలనీ, హనుమాన్‌కాలనీ, ఎంప్లాయిస్ కాలనీల్లో నెల నెలా మాదిరిగానే గురువారం కూడా కోడిగుడ్లను అంగన్‌వాడీ టీచర్లు పంపిణీ చేశారు. వాటిని ఇంటికి తీసుకెళ్లిన తల్లులు వాటిని పరిశీలించి అవాక్కయ్యారు. పగులగొట్టి చూడడంతో మురుగు వాసన రావడంతో భయభ్రాంతులకు గురయ్యారు. వీటిని తమ పిల్లలకు పెడితే పరిస్థితి ఏమిటని నిర్వాహకులను ప్రశ్నిస్తున్నారు. లబ్ధిదారులు ఈ విషయాన్ని అంగన్‌వాడీ టీచర్ల దృష్టికి తీసుకెళ్లగా.. ఐసీడీఎస్ ఉన్నతాధికారులకు వివరిస్తామని చెప్పారు. మధిర సీడీపీవో శారదాశాంతి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వాస్తవ పరిస్థితిని తెలుసుకున్నారు. కాంట్రాక్టర్‌పై ప్రభుత్వానికి నివేదికను పంపిస్తానని హామీ ఇచ్చారు.

ఈజీఎస్ సిబ్బందితో డీఆర్‌డీవో సమీక్ష

మాట్లాడుతున్న డీఆర్‌వో సన్యాసయ్య

రఘునాథపాలెం, జూలై 26: వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని డీఆర్‌డీవో సన్యాసయ్య ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని ఈజీఎస్ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో రఘునాథపాలెం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లాంటేషన్ల నిర్వహణ, వీ వెంకటాయపాలెంలో ఉన్న కలెక్టరేట్‌లో ఇంకుడ గుంతల నిర్మాణం వంటి అంశాలపై సూచనలు చేశారు. ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎపీవో పద్మయ్యనాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అన్నం శ్రీనివాసరావుకు కలెక్టర్ సన్మానం

అన్నం శ్రీనివాసరావును సన్మానిస్తున్న కలెక్టర్

రఘునాథపాలెం, జూలై 26: కరోనా సమయంలో అందించిన సేవలకు గాను అన్నం ఫౌండేషన్ అధినేత అన్నం శ్రీనివాసరావును కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ శుక్రవారం సత్కరించారు. మతిస్థితిమితం లేని ఎందరో అభాగ్యులను చేరదీసి వారికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. కార్గిల్ దివస్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని అన్నం శ్రీనివాసరావును ప్రత్యేకంగా సన్మానించారు.

జేవీఆర్ ఎన్‌సీసీ క్యాడెట్ల ర్యాలీ

సత్తుపల్లిటౌన్, జూలై 26 : స్థానిక జేవీఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ కేర్ టేకర్ నేతృత్వంలో ఎన్‌సీసీ క్యాడెట్స్, విద్యార్థులు కార్గిల్ విజయదివాస్ విజయోత్సవ ర్యాలీను ప్లకార్డులతో నినదిస్తూ కళశాల ప్రాంగణం నుంచి సత్తుపల్లి సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. 26 జూన్ 2024న జరుపుకునే కార్గిల్ విజయ్‌దివాస్ పాకిస్థాన్‌పై భారత జవాన్లు విజయం సాధించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజత్ జయంతిగా ప్రత్యేకతను సంతరించుకుందని కళాశాల ప్రిన్సిపాల్ కే.విజయ్‌కుమార్ తెలిపారు. విద్యార్థులు కొవ్వొత్తులు వెలిగించి అమరవీరులకు నివాళులర్పించారు.

'త్రివేణి'లో కార్గిల్ విజయదివస్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 26: ఖమ్మంలోని త్రివేణి పాఠశాలలో కార్గిల్ విజయ దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి మాట్లాడుతూ.. కార్గిల్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ విద్యార్థులు దేశభక్తి కలిగిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 26: తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2024-25 విద్యాసంవత్సరంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం షెడ్యూల్ విడుదలైనట్లు డీఈవో సోమశేఖరశర్మ, కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ టెన్త్‌కు 14 ఏళ్లు, ఓపెన్ ఇంటర్‌కు 15 ఏళ్లు నిండిన వారు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఆగస్టు 31 వరకు గడువుందని చెప్పారు. ఇతర వివరాలకు 8008403522 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

కేజీబీవీల నిర్వహణ పకడ్బందీగా ఉండాలి : ఏసీ

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 26: జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల (కేజీబీవీ) నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అదనపు కలెక్టర్ (ఏసీ) మధుసూదన్‌నాయక్ సూచించారు. విద్యాలయాల నిర్వహణ అంశంపై కేజీబీవీల ఎస్‌వోలతో కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 14 కేజీబీవీలుండగా వీటిల్లో 4,775 మంది విద్యార్థినులు చదువుకుంటూ వసతి పొందుతున్నట్లు చెప్పారు. విద్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని, బాలికలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఈవో సోమశేఖరశర్మ, జీసీడీవో భూలక్ష్మి, కేజీబీవీ ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

మంచుకొండ వైద్యురాలిగా శ్రీదేవి

రఘునాథపాలెం, జూలై 26: మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ శ్రీదేవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా సార్వజనీన ఆసుపత్రుల పీపీ యూనిట్‌లో పనిచేస్తున్న శ్రీదేవిని మంచుకొండకు కేటాయించారు.

ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

ఖమ్మం సిటీ, జూలై 26: ఖమ్మం గవర్నమెంట్ మెడికల్ కాలేజీ (కేజీఎంసీ), జిల్లా సార్వజనీన ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పలు పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసేందుకు ఈ నెల 30న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసర్లు-9, అసోసియేట్ ప్రొఫెసర్లు-11, అసిస్టెంట్ ప్రొఫెసర్లు-7 కలిపి మొత్తం 27 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. నిర్ణీత తేదీలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ వైద్య కళాశాల కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఖమ్మం వ్యవసాయం, జూలై 26: ఖమ్మం ఏఎంసీ మినీ ట్రాలీ అసోసియేషన్‌కు చెందిన ఐతబోయిన నాగేశ్వరరావు(57) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న అసోసియేషన్ బాధ్యులు.. ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెం వెళ్లి నాగేశ్వరరావు కుటుంబానికి రూ.10 వేల సాయం అందించారు.

అధికారులకు సీపీ అభినందనలు

మామిళ్లగూడెం, జూలై 26: ఎస్సైలుగా ప్రమోషన్ పొందిన పలువురు అధికారులకు సీపీ సునీల్‌దత్ అభినందనలు తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్సైగా)లుగా పనిచేస్తూ ఎస్సైలుగా ప్రమోషన్ పొందిన సీహెచ్ లింగయ్య, ఆర్.వెంకటరమణ, డీ.బాలస్వామినాథం, ఎం.రామలింగారెడ్డిలను సీపీ తన కార్యాలయంలో అభినందించారు.

'సర్వజ్ఞ' విద్యార్థినికి అవార్డు

విద్యార్థినిని అభినందిస్తున్న డైరెక్టర్ నాగేంద్రకుమార్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 26: ఖమ్మంలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థిని యోగ్నశ్రీ రాష్ట్ర స్థాయి నాట్య పోటీల్లో పాల్గొని నాట్యమయూరి అవార్డు సాధించిందని ఆ పాఠశాల డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్ తెలిపారు. తెలంగాణ బోనాల సందర్భంగా ప్రతిభ కనబర్చి సత్తా చాటినట్లు చెప్పారు. విద్యార్థినిని శుక్రవారం వారి పాఠశాలలో డైరెక్టర్ నీలిమ, ఉపాధ్యాయులు అభినందించారు.

కార్పొరేట్లకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్

ఖమ్మం రూరల్, జూలై 26 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా మాత్రమే ఉందని వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ అన్నారు. ప్రజావ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కాచిరాజుగూడెంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ముదిగొండ, జూలై 26 : మండల పరిధిలోని మేడేపల్లి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల 192మంది విద్యార్థులకు శుక్రవారం గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఎంపీపీ హరిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య సిబ్బంది సర్వే

ముదిగొండ, జూలై 26 : మండలంలో రెండు డెంగీ కేసులు నమోదయ్యాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు అరుణాదేవి, ధర్మేంద్ర తెలిపారు. శుక్రవారం సువర్ణాపురంలో వైద్య సిబ్బందితో కలిసి వారు సర్వే చేశారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కూసుమంచి(నేలకొండపల్లి), జూలై 26 : వర్షాకాలం వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జడ్పీ వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య అన్నారు. నేలకొండపల్లిలో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సంబంధితశాఖల అధికారులు సమాధానాలు ఇచ్చారు.

వెదజల్లే పద్ధతి ద్వారా డబ్బు ఆదా

కూసుమంచి, జూలై 26 : రైతులు వరిని పాతకాలంలో నాట్లు పెట్టే విధంగా కాకుండా, విత్తనాలు వెదజల్లే పద్ధతిలో సాగు చేస్తే ఎకరాలకు రూ.8 వేల వరకు డబ్బులు ఆదా అవుతాయని, పొలం 15రోజుల ముందే కోతకు వస్తుందని మండల వ్యవసాయశాఖ అధికారి రామడుగు వాణి అన్నారు. శుక్రవారం జక్కేపల్లి గ్రామంలో రామిని అనంతరామయ్య అనే రైతు పొలంలో వెదజల్లే పద్ధతిలో ధాన్యం చల్లి చూపించారు. ఈ విధానంతో కలిగే లాభాలను రైతులకు వివరించారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

కూసుమంచి, జూలై 26 : మండలంలోని ఎర్రగడ్డతండాకు చెందిన ఆటోడ్రైవర్ వడ్డ్యి నాగ